ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 01 -12-2024 జనరల్ 1

ఫెంగల్ తుపాను ఎఫెక్ట్...

తెలుగు రాష్ట్రాల నుంచి పలు విమాన సర్వీసులు రద్దు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30: బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుపాను కారణంగా చెన్నై, తిరుపతి నగరాల్లో విమానాల రాకపోకలకు ప్రతికూల వాతావరణం ఏర్పడింది. దీని ప్రభావంతో ఏపీ, తెలంగాణ నుంచి పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లాల్సిన ఏడు విమానాలు రద్దు చేశారు. అదే సమయంలో, తిరుపతి నుంచి హైదరాబాద్ రావాల్సిన ఏడు విమానాలు కూడా రద్దయ్యాయి. అటు, చెన్నై నుంచి హైదరాబాద్ రావాల్సిన మూడు విమానాలు రద్దయ్యాయి. ముంబయి, ఢిల్లీ నుంచి చెన్నై వెళ్లాల్సిన రెండు విమానాలను దారి మళ్లించారు. చెన్నై-విశాఖ-చెన్నై, తిరుపతి-విశాఖ-తిరుపతి విమాన సర్వీసులు కూడా ప్రతికూల వాతావరణం కారణంగా నిలిచిపోయాయి. ఫెంగల్ తుపాను కారణంగా చెన్నైలో భారీ వర్షాలతో వరదలు ముంచెత్తాయి. దాంతో విమానాశ్రయాన్ని మూసివేశారు.

ఏసీబీకి చిక్కిన భారీ అవినీతి తిమింగలం ..ఏఈ ఇంట్లో రూ.150 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం...

2లో

పెళ్లి ఊరేగింపులో దారి తప్పిన యువకుడు.. దొంగగా భావించి స్తంబానికి కట్టేసి...?



3లో

ఏకంగా రూ.52 కోట్ల ధర పలికిన ఆ అరటిపండు.. కొన్నాడు ఎలా తిన్నాడంటే..?

3లో

పాలస్తీనా ప్రజలకు ప్రధాని మోదీ లేఖ.. అండగా ఉంటామని భరోసా...



3లో



2లో

ఇందిరమ్మ రాజ్యంలో ఇది అతిపెద్ద పండగ: డిప్యూటీ సీఎం భట్టి

నల్లమలలో పులులను చూసా..

నా ముందు ఈ గుంట నక్కలెంత ?

- రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోదీ రెడీ అంటూ ఓపెన్ ఛాలెంజ్
- కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారు
- మహబూబ్‌నగర్ ప్రజా విజయోత్సవ సభలో సీఎం రేవంత్ సంచలన కామెంట్స్

ఇయ్యాల్టి న్యూస్, మహబూబ్ నగర్, నవంబర్ 30: రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా అంటూ ఆయన ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోదీ సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా అంటూ ప్రశ్నించారు. రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాది అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

మహబూబ్‌నగర్‌లో శనివారం నిర్వహించిన ప్రజా విజయోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా అంటూ చెప్పుకొచ్చారు. విపక్షాల ఉచ్చులో పడొద్దన్నారు. కుటుంబాలను నాశనం చేసుకోవద్దన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాపై పగబట్టి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని విమర్శించారు.

రైతు కష్టం నాకు తెలియదా అంటూ పేర్కొన్నారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని తాను అనుకున్నానన్నారు. కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారన్నారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందన్నారు. కుట్రలు, కుతంత్రాలు సాగనివ్వను.. కొడంగల్‌లో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. 25 వేల ఉద్యోగాలు తీసుకొస్తామన్నారు. నల్లమలలో పుట్టి పెరిగా.. మీ లాంటి గుంట నక్కలకు భయపడనన్నారు. పాలమూరు వాళ్లకు పని చేయడమే తెలుసు.. గొప్పలు చెప్పుకోరన్నారు.

రైతులే మా బ్రాండ్ అంబాసిడర్లు అంటూ సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వరి వేస్తే ఉరి కేసీఆర్ అన్నాడని.. ఇప్పుడూ వరి వేస్తే ఇప్పుడు బోనస్ ఇస్తున్నామన్నారు. వరి వేస్తే బోనస్ ఇస్తుంటే.. మూడు రోజుల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ గుండెల్లో పిడుగులు పడుతున్నాయన్నారు. ఐదేళ్లలో మొదటి ఏడాదిలో మాఫీ చేయకపోవడంతో మీరు చేసిన మాఫీ వడ్డీకే

మిగతా 2లో

కేజ్రీవాల్‌పై దాడి.. పాదయాత్రలో కలకలం!

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 30: ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ పై దాడి జరిగింది. గ్రేటర్ కైలాష్ ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్న కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి లిక్విడ్ పోశాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఘటన పూర్తి వివ రాలు తెలియాల్సివుంది. కాగా..ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుండగా కేజ్రీవాల్ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సెక్యూరిటీ అతన్ని చుట్టిముట్టి సురక్షితంగా ముందుకు తీసుకెళ్లారు. ఇదిలా ఉంటే.. ఈ ఘటనకు ముందే ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన కేజ్రీవాల్.. ఢిల్లీలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీని

మిగతా 2లో

పార్టీలో కొత్త రక్తం చేరబోతోంది.. బీజేపీ నేతలతో కిషన్ రెడ్డి కామెంట్స్

2లో

పాలిటిక్స్‌కు కేటీఆర్ బ్రేక్..



రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్..

రూ.2 లక్షల రుణమాఫీ నిధులు విడుదల

ఇయ్యాల్టి న్యూస్, మహబూబ్ నగర్, నవంబర్ 30: రూ.2 లక్షలు రుణమాఫీ కాని రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వివిధ కారణాల వల్ల ఇప్పటి వరకు రుణ మాఫీ కాని రైతుల కోసం తాజాగా రూ.2,747.67 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. లబ్ధిదారులకు రుణమాఫీ ప్రాసెస్‌లో నెలకొన్న టెక్నికల్ సమస్యలను పరిష్కరించి రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి వరకు రుణమాఫీ కాని 3.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,747.67 కోట్లు ప్రభుత్వం జమ చేయనుంది. ప్రభుత్వ నిర్ణయంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, తెలంగాణలో అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్.. ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే రెండు విడతల్లో రుణమాఫీ చేసింది. అయితే, సాంకేతిక కారణాలు, వివిధ కారణాల వల్ల కొందరు అర్హులకు రుణమాఫీ జరగలేదు. అర్హులైన 3.14 లక్షల మంది రైతులకు రుణమాఫీ నిధులు కాలేదు. దీంతో టెక్నికల్ సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం.. తాజాగా మిగిలిన రైతులకు పంట రుణమాఫీ నిధులు విడుదల చేసింది.

ఫీల్డ్‌లోకి కవిత, పీక్ టైంలో దిమ్మతిరిగే ట్విస్ట్.. ఇంట్రెస్టింగ్ పోస్ట్..!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30: రాష్ట్ర పాలిటిక్స్ రోజు రోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. ఓవైపు రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం ఏమేమి చేసిందో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు.. ఈ విజయోత్సవాలను రేవంత్ రెడ్డి సర్కార్ వందశాతం వినియోగించుకుంటోంది. ఇదే సమయంలో.. గత ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తి చూపించటమే కాకుండా.. ప్రస్తుతం తమ సర్కారుకు ఎలా అడ్డుపడుతుందన్నది వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో.. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య విమర్శలు, ఆరోపణలు, సవాళ్లతో ఫైట్ చాలా టఫ్‌గానే సాగుతోంది. అయితే.. ఇలాంటి పీక్ టైంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిమ్మతిరిగే ట్విస్ట్ ఇచ్చారు. పాలిటిక్స్‌కు తాత్కాలికంగా విరామం ఇస్తున్నట్లు శనివారం ట్విట్టర్ వేదికగా ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. "కొన్ని రోజుల పాటు వెల్‌నెస్ రిట్రీట్‌కి వెళు న్నాను. నా రాజకీయ ప్రత్యర్థులు నన్ను ఎక్కువగా మిస్సవరని ఆశిస్తున్నాను." అంటూ స్మైల్ ఎమోజీతో ట్వీట్ చేశారు. కాగా.. ఈ ట్వీట్ ఇప్పుడు

మిగతా 2లో

టీడీపీలోకి తీగల కృష్ణారెడ్డి.. ఆయనతో పాటే మల్లారెడ్డి కూడా..?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30: ఏపీలో భారీ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన టీడీపీ.. తెలంగాణపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గతంలో వివిధ కారణాలతో పార్టీని వీడిన బలమైన నాయకులను తిరిగి సొంత గూటికి తీసుకురావడానికి ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు సమాచారం.

గతంలో హైదరాబాద్ మేయర్ గా, ఎమ్మెల్యేగా పని చేసిన ఆ పార్టీ మాజీ నేత తీగల కృష్ణారెడ్డి తాను టీడీపీలో చేరనున్నట్లు ప్రకటించారు. డిసెంబర్ 3న ఆయన పసుపు కండువా కప్పుకోనున్నారు. అయితే.. తీగలను తెలంగాణ టీడీపీ అధ్యక్షుడిగా నియమించాలని

మిగతా 2లో

రైతు బంధు బంద్.. హరీష్ రావు ఫైర్!

2లో

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాలి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బీసీలు, వెనకబడ్డ వారు కాదు.. వెనక పడేయబడ్డవారు! ఈటల ఆసక్తికర వ్యాఖ్యలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30: బీసీలు, వెనకబడ్డ వారు అంటే కొంత బాధేస్తుందని ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలు అంటే వెనక పడ్డవారు కాదు వెనక పడేయబడ్డవారని అన్నారు. మన ఆత్మగౌరవం మీద దెబ్బ కొట్టి వీరు చిన్నవారు, వెనకబడ్డ వారు, వేరే వారి సపోర్ట్ ఉంటే తప్ప ముందుకు పోరు అనే భావన మంచిది కాదన్నారు. శనివారం టీ హబలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. పారిశ్రామిక విప్లవం మొదలు కాకముందు మానవజాతికి అన్ని సౌకర్యాలు అందించింది ఈ వర్గాల ప్రజలే అని మనం అంటున్నామని అన్నారు. వృత్తుల వారీగా కులాలు ఏర్పడ్డాయి తప్ప మేధస్సు, సంపద వారీగా కులాలు ఏర్పడలేదని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వస్తున్న ఈ రోజుల్లో అనేక రకాల శాస్త్ర విజ్ఞాన ఆవిష్కరణలు జరుగుతున్నాయని తెలిపారు. పేదరికం ఎదుగుదలకు శాపం కాదని, తెలివి ఎవరి సొత్తు కాదన్నారు. తెలివి కులాల బట్టి రాదని, నేను హైదరాబాదులో సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఉండి చదువుకున్నవాడిని.. అని చెప్పుకొచ్చారు. విశ్వకర్మ, నేత కార్మికులు అనేక రంగాల్లో ఉండే వారి మేధస్సు చూస్తుంటే అబ్బుర పరుస్తాయన్నారు.

రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్.. రూ.2 లక్షల రుణమాఫీ నిధులు విడుదల

సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కేటీఆర్ చేసిన ఈ ట్వీట్‌పై అటు బీఆర్ఎస్ శ్రేణులు, ఆయన అభిమానులు, మిగతా నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. నిత్యం రాజకీయ కార్యక్రమాలతో, విమర్శలతో అధికార పక్షాన్ని ఇరుకున పెడుతున్న కేటీఆర్.. కొంత కాలం విశ్రాంతి తీసుకుని రెట్టింపు ఉత్సాహంతో తిరిగి రావాలని ఆశిస్తూ.. ఆయన అభిమానులు, గులాబీ శ్రేణులు కామెంట్లు పెడుతున్నారు. అయితే.. చాలా మంది నెటిజన్లు మాత్రం.. ఆయన ఎక్కడికి వెళ్తున్నారంటూ ఆరా తీస్తున్నారు. మరోవైపు.. తన సోదరి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రెస్ట్ తీసుకుని.. చాలా రోజుల గ్యాప్ తర్వాత మళ్లీ ఈ మధ్యే ఫిల్డ్‌లోకి దిగారు. ఆమె ఇలా రంగంలోకి దిగారో లేదో ఇప్పుడు కేటీఆర్ వెల్‌నెస్ అంటూ పాలిటిక్స్‌కు బ్రేక్ ఇవ్వటం సర్వత్రా ఉత్కంఠగా మారింది. ఇన్నాళ్లు మీటింగ్‌లు, ప్రెస్ మీట్లు, సోషల్ మీడియాలో సెటైర్లు, కౌంటర్లతో.. రేవంత్ రెడ్డి సర్కారుపై విరుచుకుపడిన కేటీఆర్.. ఉన్నట్టుండి ఇలా బ్రేక్ ప్రకటించటం వెనుక అసలు మతలబు ఏంటన్న చర్చ నడుస్తోంది. అయితే.. రేవంత్ రెడ్డి సర్కారుకు కొంత సమయం ఇచ్చామని.. ప్రజలు వారు చేసిన తప్పేంటో ఇప్పటికే తెలుసుకున్నారని.. ఇక ప్రజాక్షేత్రంలోనే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదామంటూ ఇటీవలే.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తమ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాగా.. ఇప్పుడు ఆయన చెప్పినట్టుగానే ప్రభుత్వానికి ఏడాది కాలం పూర్తయిన వేళ.. ఉన్నట్టుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్ ఇలా బ్రేక్ తీసుకోవటం ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. దీని వెనుకు కేసీఆర్ స్ట్రాటజీ ఏమైనా ఉందా.. లేదా ఇన్నాళ్లు ప్రజల్లో లేని కవితను హైలైట్ చేయటానికి ఏమైనా ప్లాన్ చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

టీడీపీలోకి తీగల కృష్ణారెడ్డి.. ఆయనతో పాటే మల్లారెడ్డి కూడా..?

చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఆయన వియ్యంకుడు, మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా టీడీపీలో చేరే అవకాశం ఉందన్న ప్రచారం కూడా సాగుతోంది. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మల్లారెడ్డికి కష్టాలు మొదలయ్యాయి. కాలేజీల్లో అక్రమ నిర్మాణాలు, భూ కుంభకోణాలు.. ఇలా రోజుకో వివాదం ఆయనకు నిద్ర లేకుండా చేస్తోంది. మల్లారెడ్డి అల్లుడు, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన కాలేజీలో కొన్ని భవనాలను సైతం కూల్చివేసింది రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వం. ఆ సమయంలో రేవంత్ రెడ్డిని కలిసేందుకు మల్లారెడ్డి ప్రయత్నించినా.. అపాయిట్మెంట్ దొరకలేదు. దీంతో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి గోడు వెల్లబోసుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ లో చేరేందుకు కూడా మల్లారెడ్డి సిద్ధమయ్యారన్న వార్తలు వినిపించాయి.

అప్పట్లో హస్తం గూటికి చేరుతారని టాక్..

మల్లారెడ్డే మనసు మార్చుకున్నారో? లేక కాంగ్రెస్ పెద్దలే వద్దన్నారో? తెలియదు కానీ.. ఆయన హస్తం గూటికి మాత్రం చేరలేదు. దీంతో మళ్లీ అప్పుడప్పుడు బీఆర్ఎస్ పార్టీలో హడావుడి చేస్తూ వస్తున్నారు మల్లారెడ్డి. అయితే.. శనివారం అనూహ్యంగా ఆయన చంద్రబాబును కలవడంతో కొత్త చర్చ మొదలైంది. మల్లారెడ్డి టీడీపీలోకి చేరేందుకు సిద్ధమైనట్లు ప్రచారం సాగుతోంది. ఎన్డీయే ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీలో చేరడం ద్వారా కేంద్రం నుంచి సపోర్ట్ పొందొచ్చని మల్లారెడ్డి భావిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది.

ఏసీబీకి చిక్కిన భారీ అవినీతి తిమింగలం.. ఏఈ ఇంట్లో రూ.150 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30: అవినీతి నిరోధక శాఖకు మరో భారీ అవినీతి తిమింగలం చిక్కింది. నీటి పారుదల శాఖ ఏఈ నిఖేశ్‌కు సంబంధించి రూ.150 కోట్లకు పైగా ఆస్తులను అధికారులు గుర్తించారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి నిఖేశ్ బంధువులతో పాటు సన్నిహితుల ఇళ్లలో కలిపి 30 ప్రాంతాల్లో ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. నిఖేశ్ పేరిట పలు ఫామ్‌హౌజ్‌లు, వ్యవసాయ భూములు, ఇళ్లు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో మూడు ఫాంహౌజ్‌ల విలువే రూ.80 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. రెడ్‌హిల్స్‌లోని రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏఈ నిఖేశ్ గతంలో పట్టుబడ్డాడు. ఒక అనుమతి కోసం దరఖాస్తుదారుడి నుంచి రూ.2,50,000 డిమాండ్ చేసి, ఈఈ బన్సీలాల్, మరో ఏఈ కార్తీక్‌తో కలిసి నిఖేశ్ ఏసీబీకి చిక్కాడు. అప్పటి నుంచి నిఖేశ్ సస్పెన్షన్‌లో ఉన్నాడు.

బెంబేలెత్తిస్తున్న 'పెద్దపులి' - వరుస దాడులతో బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

ఇయ్యాల్టి న్యూస్, ఆదిలాబాద్, నవంబర్ 30: వరుస దాడులు చేస్తున్న పెద్దపులి తీరుతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. భారీ ఆకారం, భీకరమైన గాండ్రింపుతో వెళుతున్న పెద్దపులిని చూస్తూ భయాందోళనకు గురువుతున్నారు. పత్తి తీసే సమయంలోనే పులి రైతులపై దాడి చేయడం పరిపాటిగా మారుతోంది. ఉమ్మడి జిల్లాలోకి తోడును వెతుక్కుంటూ వస్తున్న పులులు మనుషులు, పుశువులపై దాడి చేసి చంపేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో పులిని ట్రాకింగ్ చేసే విషయంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. మహారాష్ట్రలోని తిప్పేశ్వర్, తడోబా ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి అడవి నుంచి కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు వస్తున్న పులులు నవంబరులోనే దాడులు చేస్తున్నాయి. 2020 నవంబర్ 12న దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన విఘ్నేష్ (22), అదే నెల 29న పెంచికల్‌పేట్ మండలంలోని నిర్మల (18) అనే మహిళను, 2023లో నవంబర్ 23న వాంకిడి మండలంలోని ఖానాపూర్‌లో సిడాం భీము (60)పై దాడి చేసి బలితీసుకుంది. మళ్లీ తాజాగా 2024 నవంబర్ 29న గన్నారం గ్రామానికి చెందిన మోర్లే లక్ష్మిపై పులి దాడి చేసి హతమార్చింది. కాగా ఇవాళ కూడా సిర్పూర్(టి) మండలం దుబ్బగూడకు చెందిన రైతు సురేశ్‌పై దాడి చేయగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

రైతు బంధు బంద్.. హరీష్ రావు ఫైర్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును రద్దు చేయాలని చూస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 ఇస్తామని చెప్పి.. ఇప్పుడు సన్నలకు రూ.500 బోనస్ ఇవ్వడమే రైతులకు మేలు అని మంత్రి అంటున్నారని అన్నారు. సాగుకు పెట్టుబడి సాయం అందించి రైతన్నకు భరోసా కల్పించిన రైతు బంధు పథకాన్ని శాశ్వతంగా బంధు పెట్టే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపడం సిగ్గు చేటు అని అన్నారు. "రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 5,19,605 క్వింటాళ్ల సన్న వడ్లను క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ లెక్కన రైతులకు దక్కిన బోనస్ సుమారు రూ. 26 కోట్లు మాత్రమే. అదే రైతుబంధు కింద ఏడాదికి రూ. 7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుంది. మీరు మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఎకరాకు రూ. 15,000 చెల్లిస్తే ఇది ఇంకా ఎక్కువ అవుతుంది. మరి రైతు బంధు కంటే, బోనస్ అందించడం రైతులకు మేలు ఎట్లవుతుందో వ్యవసాయ మంత్రి , రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ట్విట్టర్ వేదికగా సవాల్ చేశారు.

బెల్ట్ షాపులు పెడితే.. బెల్ట్ తీస్తా..! ఏపీ సీఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, నవంబర్ 30: బెల్ట్ షాపులు పెడితే.. బెల్ట్ తీస్తాను అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన శనివారం బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి పెన్షన్లు అందజేశారు.. ఇక, ఆ తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 45 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి కూటమిని గెలిపించారని ధన్యవాదాలు తెలిపారు.. ఇక, అనంతపురం జిల్లాపై తనకు ప్రత్యేక అభిమానం ఉంది అని గుర్తుచేసుకున్నారు.. పక్క రాష్ట్రాల్లో పెన్షన్‌లు చాలా తక్కువుగా ఇస్తున్నారు.. మన పక్క గ్రామం కర్ణాటకలో వుంది అక్కడ కేవలం 1200 రూపాయిలు మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని వెల్లడించారు.. ఇక, గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి అని ఆవేదన వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు.. ఎన్ని పాపాలు చేయాలో అన్ని చేశారు.. ఎక్కడికక్కడ అప్పులు చేశారని మండిపడ్డారు.. చివరకు తహసీల్దార్ కార్యాలయలు తాకట్టు పెట్టే పరిస్థితికి గత ప్రభుత్వం తయారయ్యిందని ఫైర్ అయ్యారు.. ఒకప్పుడు నాసిరకం మద్యం దొరికేది.. ఇప్పుడు ఇక్కడే మంచి మద్యం దొరుకుతుందన్నారు.. అయితే, బెల్ట్ షాపులు పెడుతున్నారని ప్రచారంపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.. బెల్ట్ షాపులు పెడితే%%% బెల్ట్ తీస్తా అంటూ వార్నింగ్ ఇచ్చారు.. మద్యం దుకాణాల విషయలో నాయకులు, దందాలు చేసే వారు దూరితే వారిని వదలను అంటూ హెచ్చరించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

లగచర్లలో బహుళార్థ పారిశ్రామిక పార్కు.. భూసేకరణకు నోటిఫికేషన్ జారీ

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో బహుళార్థ పారిశ్రామిక పార్కు భూసేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈక్రమంలో దుద్యాల మండలంలోని లగచర్లలో 110 ఎకరాల 32 గుంటలు, పోలేపల్లిలో 71 ఎకరాల 39 గుంటల భూసేకరణ కోసం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. లగచర్లలో రైతులు, స్థానికుల ఆందోళనల నేపథ్యంలో అంతకుముందు ఇక్కడ ఫార్మా విలేజ్‌ల కోసం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌ను ఇటీవల ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. గతంలో దుద్యాల మండలం హకీంపేట, లగచర్ల, పోలెపల్లి గ్రామాల్లో ఫార్మావిలేజ్ కోసం 1538 ఎకరాల భూసేకరణ కోసం నోటిపిషన్ జారీ చేసిన సర్కారు ఉద్రిక్తతల నేపథ్యంలో వెనక్కి తగ్గింది. ఫార్మా విలేజ్‌కు బదులుగా తాజాగా మల్టిపర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం భూములు సేకరించనుంది. కాలుష్యకారక ఫార్మా కంపెనీల కోసం భూములు ఇవ్వబోమని ఆయా గ్రామాల రైతులు విముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కారు ఫార్మా విలేజ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. కాలుష్యం లేని, పర్యావరణ హిత పరిశ్రమల ఏర్పాటుకే పారిశ్రామిక వాడ ఏర్పాటులో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పరిశ్రమల ఏర్పాటు ద్వారా కరవు పీడిత ప్రాంతమైన కొడంగల్‌లో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కాంగ్రెస్ సర్కారు యోచిస్తోంది.

నల్లమలలో పులులను చూసా..

మిగిలిందని విమర్శించారు. ఒక్క రోజే 18 వేల కోట్లు రైతులకు మాఫీ చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ కాళేశ్వరం కడిగితే లక్ష 20 వేల కోట్లు పెట్టారని.. కాళేశ్వరం కుప్పకూలిందని సీఎం విమర్శించారు. మేము కట్టిన నాగార్జున సాగర్.. ఎల్లంపల్లి ఎట్లా ఉన్నాయి చూడాలన్నారు. మంత్రులపై సీఎం సెటైర్లు వేశారు. ఉత్తమ్ పాలమూరు అల్లుడు.. అల్లుడిగా రుణం తీర్చుకోవాలి అని రేవంత్ అన్నారు. మల్లు వారిది పాలమూరే.. 100 ఖర్చు ఐతే 50 రాసుకుంటం.. విరివిగా నిధులు ఇవ్వండి అంటూ భట్టికి విజ్ఞప్తి చేశారు. దామోదర రాజనర్సింహ.. చెప్పింది కాదని అనడు.. అందుకే ఇంచార్జి మంత్రిగా పెట్టుకున్నా అని చెప్పారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఇది అతిపెద్ద పండగ: డిప్యూటీ సీఎం భట్టి

ఇయ్యాల్టి న్యూస్, మహబూబ్ నగర్, నవంబర్ 30 : తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హమీలను నేరవేర్చింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో రైతలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ.. రుణమాఫీ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ పథకాల అమలు చేస్తుంది. ఇందులో భాగంగా.. మహబూబ్ నగర్ జిల్లాలోని అమిస్తాపూర్ ప్రాంతంలో.. రాష్ట్ర ప్రభుత్వం.. రైతు పండుగ వేడుకలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా శనివారం ఈ సభకు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. మాట్లాడుతూ.. గడిచిన 10 సంవత్సరాల్లో రైతుల కోసం, వ్యవసాయం కోసం బీఆర్ఎస్ చేసింది ఏమి లేదని అన్నారు. అలాగే ఇందిరమ్మ రాజ్యంలో ఇది అతిపెద్ద పండగ అని.. తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించినవేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు అదేమైపోయిందో మనం చూశామని.. 10 ఏళ్లలో ఏ ప్రాజెక్టులు నిర్మించకపోగా.. పాలమూరును ఎడారిగా మార్చారని, కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్నా తెలంగాణలో మా హయాంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిందని.. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.ం

పార్టీలో కొత్త రక్తం చేరబోతోంది.. బీజేపీ నేతలతో కిషన్ రెడ్డి కామెంట్స్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 30: కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నాంపల్లిలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రానున్న రోజుల్లో ప్రజలను సంఘటితం చేసేలా ఉద్యమం చేయాలని నేతలను పిలుపునిచ్చారు. కొత్త రక్తం పార్టీలో చెరబోతుంది.. గ్రామ స్థాయి నుంచి జాతీయి స్థాయి వరకు కొత్త నాయకత్వం రాబోతుందని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మంచి నాయకత్వం వచ్చేలా కమిటీలు వేయాలని సూచించారు. తెలంగాణలో బీజేపీకి మంచి భవిష్యత్తు ఉందని ప్రధాని చెప్పారని గుర్తుచేశారు. హామీల అమలులో కాంగ్రెస్ ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. మీరు ధైర్యంగా ముందుకి వెళ్ళాలని ప్రధాని మాకు భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సూచించినట్లు చెప్పుకొచ్చారు. ప్రధాని మోడీ స్ఫూర్తితో ముందుకి వెళ్దామని సూచించారు. ఆదివారం బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేస్తామని ప్రకటించారు. అసెంబ్లీ, జిల్లాల వారీగా చార్జిషీట్ తయారు చేసి విడుదల చేస్తామని అన్నారు.

కేజ్రీవాల్‌పై దాడి.. పాదయాత్రలో కలకలం!

గ్యాంగ్ స్టర్లు నడిపిస్తున్నారని, దుకాణాలపై జరుగుతున్న దాడుల వల్ల వ్యాపార వర్గాల్లో భయాందోళనలు నెలకొన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఆయన కామెంట్స్ చేసిన గంటల వ్యవధిలోనే ఈ దాడి జరగడం సంచలనం రేపుతోంది. ఇదిలా ఉంటే.. కేజ్రీవాల్ పాదయాత్ర చేస్తున్న సమయంలో కొందరు దుండగులు కేజ్రీవాల్‌పై దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ చెప్పారు. ఢిల్లీలోని వికాస్‌పురిలో అరవింద్ పాదయాత్ర చేస్తుండగా.. కొందరు ఆయన దగ్గరికి వచ్చారని.. దాడి చేసేందుకు ప్రయత్నించారని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో అక్కడే ఉన్న పోలీసులు.. వారిని అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదని సంచలన ఆరోపణలకు తెర తీశారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆప్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

తిరుమలలో మరోసారి విజిలెన్స్ వైఫల్యం.. వాహనంపై క్రైస్తవ మతానికి సంబంధించిన ప్రభోధాలు..

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, నవంబర్ 30: కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో మరోసారి విజిలెన్స్ వైఫల్యం భయటపడింది. ఈ సారి ఏకంగా శ్రీవారి ఆలయంలో పూజలు నిర్వహించే అర్చకులు బస చేసే అర్చక నిలయం ముందే క్రైస్తవ మతానికి సంబంధించిన ప్రభోధాలు ఉన్న వాహనాన్ని నిలపడం విమర్శలకు దారితీసింది. అలిపిరి టోల్‌గేట్, జీఎన్‌సీ టోల్‌గేట్ వద్ద విజిలెన్స్ తనిఖీలు దాటుకోని వాహనం అర్చక నిలయం వద్దకు చేరుకోవడం.. ఆ వాహనాన్ని అక్కడే పార్క్ చేసి వెళ్లిపోయారు గుర్తుతెలియని వ్యక్తులు. అయినా, విజిలెన్స్ అధికారులు మాత్రం వాహనాన్ని గుర్తించకపోవడం.. వాహనంపై స్టికర్‌ని తొలగించే ప్రయత్నం చెయ్యకపోవడంతో విజిలెన్స్ అధికారుల డొల్లతనాన్ని భయటపెట్టింది.. కాగా, గతంలోనూ ఇలాంటి వైఫల్యాలు వెలుగు చూడడం.. విజిలెన్స్ వ్యవహారంపై భక్తులు తీవ్రస్థాయిలో మండిపడిన ఘటనలు చాలానే ఉన్నాయి.. అయితే, టీటీడీ కఠినంగా ఉన్నా.. ఇలాంటి ఘటనలు జరుగుతుండడం విమర్శలకు దారి తీస్తోంది.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బంగ్లాదేశ్ ప్రభుత్వం అక్కసు.. 17 'ఇస్కాన్' బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30: బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి హిందూ సంస్థలపై విషం కక్కింది. ఇస్కాన్ తో సంబంధమున్న 17 మంది బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయాలని బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు బంగ్లాదేశ్ ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (బీఎఫ్ఐయూ) ఆదేశాలు జారీ చేసింది. ఈ ఖాతాలన్నీ 30 రోజుల పాటు ఫ్రీజ్ దశలో ఉంటాయని, లావాదేవీలు చేయడానికి వీల్లేదని ఆర్డర్స్‌లో పేర్కొన్నారు. ఇస్కాన్‌కు సంబంధించిన ఆ 17 బ్యాంకు అకౌంట్ల లావాదేవీల సమాచారాన్ని మూడు రోజుల్లోగా తమకు పంపాలని బీఎఫ్ఐయూ కోరింది. ఫ్రీజ్ అయిన అకౌంట్ల జాబితాలో ఇస్కాన్ మాజీ సభ్యుడు చిన్మయ్ కృష్ణదాస్ బ్యాంకు ఖాతాలు కూడా ఉన్నాయి. ఆయనపై అక్టోబరు 30న దేశ ద్రోహం అభియోగాలను పోలీసులు నమోదు చేశారు.

పాలస్తీనా ప్రజలకు ప్రధాని మోదీ లేఖ.. అండగా ఉంటామని వెల్లడి



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 30: పాలస్తీనా ప్రజలకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లేఖ రాశారు. పాలస్తీనా అభివృద్ధికి తాము మద్దతుగా ఉంటుందని తెలిపారు. పాలస్తీనాలో కొనసాగుతున్న ఘర్షణలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హమాస్, ఇజ్రాయెల్ మధ్య చాలా కాలంగా యుద్ధం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ యుద్ధం వల్ల వేలాది మంది ప్రజలు చనిపోయారు.. అలాగే, ప్రపంచంలోని చాలా దేశాలు అనేక రకాలుగా నష్టపోయాయని వెల్లడించారు. తక్షణమే కాల్పుల విరమణ, బందీలను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు ఉగ్రవాద కార్యకలాపాలకు స్వస్తి పలకాలని నరేంద్ర మోదీ కోరారు.

ఇక, భారత ప్రధాని మోదీ రాసిన లేఖపై న్యూఢిల్లీలోని పాలస్తీనా రాయబార కార్యాలయం స్పందించింది. ఇజ్రాయెల్- హమాస్ మధ్య శాశ్వత పరిష్కారానికి సంబంధించిన చర్చలు జరగాలని భారతదేశం విశ్వసిస్తుందని ఆ దౌత్య కార్యాలయం ఇన్‌చార్జి అబేద్ ఎల్రాజేజ్ అబు జజార్ తెలిపారు. గాజా ప్రజలకు మానవతా సహాయం అందించడం కొనసాగించడానికి భారత్ తన నిబద్ధతను కలిగి ఉందని పేర్కొన్నారు. త్వరలోనే హమాస్- ఇజ్రాయెల్ మధ్య సమస్యలు పరిష్కారం దొరుకుతుందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

బంగ్లాదేశ్‌లో భారత జాతీయ జెండాకి ఘోర అవమానం..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30: బంగ్లాదేశ్‌లో గత కొంతకాలంగా భారత వ్యతిరేక వాయిస్ వినిపిస్తుంది. తాజాగా భారత జాతీయ జెండాను అవమానిస్తున్నట్లు ఉన్న ఒక ఫొటో సోషల్ మీడియాలో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటన, బంగ్లాదేశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలోకి వెళ్తున్న విద్యార్థులు.. ఆ సంస్థ గేటు దగ్గర నేలపై పరచి ఉన్న ఇండియన్ ఫ్లాగ్ ను తొక్కుకుంటూ వెళ్తున్నారు. దీనికి సంబంధించిన ఫొటోని నెట్టింట పోస్ట్ చేశారు. ఆ ట్విట్ లో భారత జాతీయ జెండాను తొక్కుతూ.. బంగ్లాదేశ్ లో సమస్యలకు కారణం ఏంటని క్వాష్చన్ ఇచ్చారు. అయితే, మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ అప్పగించకపోవడంతో.. బంగ్లాదేశ్‌లో ఇండియాపై వ్యతిరేకత పెరుగిపోతుందనే వాదన స్పష్టంగా కనిపిస్తుంది. అలాగని భారత్, బంగ్లాదేశ్ అరాచక శక్తులకు తలొగ్గే ఛాన్స్ కూడా లేదు. కాకపోతే, ఈ భారత వ్యతిరేక ధోరణి కొంత మేర మనకు ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. దీనిపై ఇండియా.. రాజకీయంగా, దౌత్య పరంగా, శాంతియుతంగా ముందుకెళ్లడం మంచిదనే వాదన వినిపిస్తుంది.

ఇద్దరు గగనయాత్రికుల ప్రాథమిక శిక్షణ పూర్తి : ఇస్రో

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30: అమెరికా అంతరిక్ష శిక్షణా కేంద్రం నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఆధ్వరంలో.. ఇద్దరు భారతీయ వ్యోమగాములు అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. అయితే ఆ ఇద్దరికి చెందిన ప్రాథమిక శిక్షణ పూర్తి అయినట్లు ఇస్రో ప్రకటించింది. ప్రైమ్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, బ్యాకప్ గ్రూపు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణ నాయర్ .. అమెరికాలో శిక్షణ పొందుతున్నారు. ఏక్సియమ్ మిషన్ 4 కోసం ఈ ఏడాది ఆగస్టు నుంచి వాళ్లు శిక్షణలో ఉన్నట్లు ఇస్రో తెలిపింది.

ఇద్దరు గగనయాత్రికుల ప్రాథమిక శిక్షణ విజయవంతంగా పూర్తి అయినట్లు ఇస్రో పేర్కొన్నది. ఆ శిక్షణ సమయంలో.. మిషన్ సంబంధిత గ్రౌండ్ ఫెసిలిటీ టూర్స్, మిషన్ లాంచ్ ఫేస్, స్పేస్‌ఎక్స్ సూట్ ఫిక్స్ చెక్స్, ఫుడ్ ఆప్షన్స్ గురించి శిక్షణ తీసుకున్నారు. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ గురించి కూడా భారతీయ వ్యోమగాములు శిక్షణ పొందారు. అంతరిక్షంలో ఏర్పడే అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలన్న అంశంపై తొలి దశ శిక్షణలో తెలిపారు.

అమెరికాలో మరో తెలుగు విద్యార్థి మృతి.. షికాగోలో కాల్చి చంపిన దుండగులు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30: అమెరికాలో భారతీయులపై దారుణాలు ఆగడంలేదు. కోటి ఆశలతో అడుగుపెట్టిన నవ యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అమెరికాలో రోజు రోజుకీ గన్ కల్చర్ పెరిగిపోతోంది. తాజాగా దుండగులు చేతిలో మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. ఖమ్మం రూరల్ ప్రాంతానికి చెందిన సాయితేజ దారుణ హత్యకు గురయ్యాడు. రూరల్ మండలం రామన్నపేటకు చెందిన నూకారపు కోటేశ్వరరావు, వాణి దంపతుల కుమారుడు సాయితేజ 4 నెలల క్రితం ఎమ్మెస్ చదవడానికి అమెరికా వెళ్లారు. చదువుతోపాటు షాపింగ్ మాల్‌లో స్టోర్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. భారత కాలమాన ప్రకారం శుక్రవారం(నవంబర్ 29) రాత్రి ఒంటిగంట ప్రాంతంలో సాయితేజపై ఇద్దరూ గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపి క్యాష్ కౌంటర్‌లోని నగదుతో పారిపోయారు. దుండగులు కాల్పుల్లో నుకారపు సాయితేజ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చదువుకుంటూ చికాగోలో స్టోర్‌లో సాయితేజ పని చేస్తున్నారు.

తల్లిదండ్రులకు భారంగా కాకుండా ఉండాలనుకున్నాడు. ఇంతలోనే అనుకోని ఘటనతో ఆ కుటుంబం తల్లిడిల్లిపోతోంది. కోటేశ్వర రావు, వాణి దంపతులకు ఇద్దరు పిల్లలు. ఒక అమ్మాయి, ఒక అబ్బాయి. అమ్మాయి రెండు సంవత్సరాల క్రితం అమెరికా వెళ్లింది. యూఎస్‌లోనే ఉన్నత చదువులు చదువుతోంది. 4 నెలల క్రితం కుమారుడు సాయితేజను సైతం ఉన్నత చదువుల కోసం పంపించారు. అయితే ఒక్క కుమారుడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. బందువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో తేజ నివాసానికి చేరుకుని తల్లి తండ్రులను ఓదార్చే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘురాం రెడ్డి ఫోన్ లో కుటుంబ సభ్యులను ఓదార్చారు. సాయితేజ భౌతికకాయాన్ని త్వరగా ఇక్కడకు తీసుకువచ్చేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

పెళ్లి ఊరేగింపులో దారి తప్పిన యువకుడు.. దొంగగా భావించి స్తంబానికి కట్టేసి...?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30: పెళ్లి అంటేనే ఎంతో సందడి.. కోలాహలం ఉంటుంది. బంధు, మిత్రుల రాకపోకలతో హడావుడిగా ఉంటుంది. మొత్తానికి పెళ్లంటేనే ఒక ఉత్సవంలా ఉంటుంది. అయితే పెళ్లి వేడుకలో అపశృతి చోటుచేసుకుంది. పెళ్లికొచ్చిన ఓ యువకుడు దారి తప్పడు. అంతేకాకుండా మద్యం మత్తులో ఉన్నాడు. ఎక్కడికెళ్తున్నాడో అర్థం కావడం లేదు. ఊరు కాని ఊరు. మద్యం మైకంలో ఉన్నాడు. అంతే స్థానికుల చేతిలో చిక్కాడు. ఇంకేముంది.. దొంగగా భావించి చావబాదారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ నుంచి పొరుగున ఉన్న డియోరియా జిల్లాలోని తార్కుల్వా గ్రామంలో బుధవారం రాత్రి వివాహ ఊరేగింపు జరుగుతోంది. ఆ పెళ్లికొచ్చిన బంధువు.. పొరపాటున దారి తప్పాడు. పైగా మద్యం మైకంలో ఉండి.. ఓ ఇంటి తలుపు తట్టాడు. ఇంకేముంది దొంగగా భావించి.. స్థానికులు విద్యుత్ స్తంభానికి కట్టేసి చావబాదారు. అంతకముందు రోజే.. ఆ కాలనీలో చోరీ జరిగింది. మళ్లీ దొంగలు పడ్డారేమోనన్న అనుమానంతో పెళ్లి ఊరేగింపు నుంచి దారి తప్పిన బంధువును దొంగగా భావించి చితకబాదారు. సమాచారం అందుకున్న పోలీసులు.. తీవ్రగాయాలు పాలైన బాధితుడ్ని ఆస్పత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పెళ్లి ఊరేగింపులో దారి తప్పిపోయాడని పోలీసులు తెలిపారు. స్థానికులేమో దొంగగా భావించి కొట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇంకా తేలని మహారాష్ట్ర సీఎం.. హోం మినిస్ట్రీ పైనే శివసేన పంచాయతీ..

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 30: మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వచ్చి వారం గడిచింది. బీజేపీ నేతృత్వంలోని ఏక్ నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీల "మహాయుతి" కూటమి ఘన విజయం సాధించింది. 288 అసెంబ్లీ స్థానాల్లో 233 సీట్లను కైవసం చేసుకుంది. బీజేపీ ఒంటరిగా 132 స్థానాలు సాధించి, సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచింది. అయితే, మహాయుతి గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.ముఖ్యమంత్రి విషయంలో మహారాజకీయాల్లో చర్చోపచర్చలు నడుస్తున్నాయి. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ జేపీ నడ్డాతో రెండు రోజుల క్రితం షిండే, ఫడ్నవీస్, అజిత్ పవార్ భేటీ అయ్యారు. దీని తర్వాత ఏదైనా ప్రకటన వస్తుందని ఊహించినప్పటికీ అలాటిదేం జరగలేదు. ఏక్‌నాథ్ షిండే సీఎం పదవి గట్టిగా కోరుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు దేవేంద్ర ఫడ్నవీస్‌కి సీఎం పోస్ట్ ఇవ్వాలని బీజేపీ భావిస్తోంది. ఇదిలా ఉంటే, బీజేపీ సీఎం పోస్టుతో పాటు హోం మినిస్ట్రీ కూడా తన వద్దే ఉంచుకోవాలని భావిస్తోంది. ఇప్పుడు ఇదే బీజేపీ-శివసేన మధ్య పంచాయతీకి దారి తీసింది. శివసేన నేత సంజయ్ శిర్సత్, కొత్త ప్రభుత్వంలో తమ పార్టీ హోంశాఖ కావాలని కోరాడు. "హోం శాఖ పార్టీ (శివసేన) వద్ద ఉండాలి. ఈ శాఖకు సాధారణంగా ఉప ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తారు, అయితే ముఖ్యమంత్రి దానిని కూడా నిర్వహించడం సరికాదు" అని ఔరంగాబాద్ పశ్చిమ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న శిర్సత్ అన్నారు. మరాఠా కోటా ఉద్యమాన్ని షిండే పరిష్కరించాలని ఆయన చెప్పారు. లడ్కీ బహిన్ పథకాన్ని, ఇతర సంక్షేమ చర్యల్ని ఆయన హైలెట్ చేశారు.

వయనాడ్ ప్రజల కోసం నా ఆఫీస్ తలుపులు తెరిచే ఉంటాయి: ప్రియాంకా గాంధీ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30: వయనాడ్ ప్రజల కోసం తన ఆఫీస్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని కాంగ్రెస్ అగ్ర నేత, వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ అన్నారు. ఎంపీగా గెలిచిన సందర్భంగా వయనాడ్‌లో శనివారం ప్రియాంక కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సోదరుడు రాహుల్‌గాంధీ సహా ప్రియాంక హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ.. వయనాడ్ ఎంపీగా ఎన్నికైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. వయనాడ్ ప్రజల కోసం పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, శక్తివంచన లేకుండా పని చేస్తానని చెప్పారు. వయనాడ్ ప్రజలు నుంచి తాను నేర్చుకోవల్సింది ఉందని.. అందుకే ఇక్కడికి వచ్చినట్లు పేర్కొన్నారు. మీ సమస్యలను లోతుగా అర్థం చేసుకుంటానన్నారు. జంతువులతో ఎదురవుతున్నా సమస్యల గురించి తనకు తెలుసన్నారు. వైద్యం, మెరుగైన విద్యాసంస్థల కోసం ప్రయత్నిస్తానని చెప్పారు. సమస్యలు తెలుసుకోవడానికి మీ ఇంటి తలుపు తడతానన్నారు. అంతేకాకుండా ఏ సమస్య వచ్చినా.. ఆఫీస్ తలుపలు తెరిచే ఉంటాయని వయనాడ్ ప్రజలకు ప్రియాంక హామీ ఇచ్చారు.

ఏకంగా రూ.52 కోట్ల ధర పలికిన ఆ అరటిపండు.. కొన్నోడు ఎలా తిన్నాడంటే..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 30: 'బనానా టేప్' ఈ పదం ప్రస్తుతం తెగ వార్తల్లో నిలుస్తోంది. అందుకు కారణంగా టేప్ వేసిన అరటిపండు కళ్లు చెదిరే ధర పలకడమే. ఇటీవలే న్యూయార్క్‌లో జరిగిన వేలంలో ఒక అరటిపండుకు నమ్మలేనంత ధర పలికిన విషయం తెలిసిందే. గోడకు టేపుతో అతికించి ఉన్న ఆ అరటిపండును ఓ వ్యక్తి 6.24 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 52.7 కోట్లు)కు కొనుగోలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. చైనా పారిశ్రామికవేత్త జస్టిన్ సన్ వేలంలో దీనిని సొంతం చేసుకున్నాడు. అయితే, కొన్ని తర్వాత ఆ అరటిపండును సెకన్ల వ్యవధిలోనే అతను తినేశాడు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇటలీ విజువల్ ఆర్టిస్ట్ మౌరిజియో కాటెలన్ 2019లో దీనిని సృష్టించాడు. గోడపై ఒక అరటిపండుకు టేప్ వేసి అతికించడం మినహా దీంట్లో ప్రత్యేకతేమీ లేదు. ఈ అరటిపండుకు 'కమెడియన్' అని పేరు పెట్టాడు. అప్పటి నుంచి ఈ కదళీఫలం వార్తల్లో నిలుస్తోంది. 'కమెడియన్' పేరిట చేసిన ఈ అరటి పండు ఆర్ట్‌వర్క్‌ను మియామి బీచ్ ఆర్ట్ బాసెల్‌లో తొలిసారి ప్రదర్శించారు. ఇది ఐదేళ్ల క్రితం రూ.98 లక్షలతో అమ్ముడుపోయింది. ఆ తర్వాత కూడా ఇదే ధరకు అమ్ముడుపోయింది. ఆ తర్వాత కాటెలన్ దీని ధరను పెంచారు. తాజా వేలంలో ఇది ఏకంగా 6.2 మిలియన్ డాలర్లకు అమ్ముడోపోయి ఆశ్చర్యపరిచింది.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

'చూసి మూర్వాలే'

ఆదివారం 01 -12-2024

నాగచైతన్య పెళ్లికి ముందు ఖరీదైన కార్ కొన్న నాగ్.. దాని కాస్ట్ ఎంతంటే...?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 30 : టాలీవుడ్ కింగ్ నాగార్జున కార్ గ్యారేజ్ లో మరో కొత్త కారు చేరింది. టొయోటా లెక్సస్ టాప్ ఎండ్ మోడల్ ఖరీదైన కార్ కొన్నారు కింగ్. తన కొత్త కారు రిజిస్ట్రేషన్ కోసం ఖైరతాబాద్ లో మెరిశారు నాగ్. ఆ సరికొత్త కార్ చూడడానికి ఫ్యాన్స్ ఎగబడ్డారు. ఆ కార్ ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. దీంతో ఆ కార్ ధర ఎంతని ఆరా తియ్యడం స్టార్ట్ చేశారు సినీ ఆడియన్స్.అయితే తాజాగా అందుతన్న సమాచారం మేరకు నాగ్ కొన్న ఈ సరికొత్త ఖరీదైన కార్ విలువ అక్షరాలా 2.5 కోట్లని తెలుస్తుంది. ఇప్పటికే నాగ్ దగ్గర పలు ఖరీదైన కార్లు ఉన్నాయి. అలాగే ఆయన కొడుకు అక్కినేని నాగచైతన్య దగ్గర సైతం కొన్ని వెరైటీ కార్స్ ఉన్నాయి. ఇక ఇప్పుడు నాగ్ మరో కార్ కొనడంతో సినీ అభిమానులు ఈ కార్ ను నాగచైతన్య పెళ్లి స్పెషల్ గా కొన్నారేమో అని అంటున్నారు. ఇప్పటికే నాగచైతన్య పెళ్లి పనులు స్టార్ట్ చేశారు. తాజాగా నాగచైతన్య, శోభిత మంగళ స్నానాలు కూడా జరిగాయి. వీరి వివాహం డిసెంబర్ 4న గ్రాండ్ గా జరుగనుంది. అలాగే అఖిల్ సైతం ఇటీవల ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. తనకి కాబోయే భార్యను కూడా పరిచయం చేసాడు అఖిల్. తన ఇద్దరి కొడుకుల పెళ్లి ముందు నాగ్ కార్ కొనడంతో ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుంది.

తెలంగాణలో పుష్ప 2 కోసం భారీగా పెరిగిన టికెట్ ధరలు..

అర్ధరాత్రి షోల పర్మిషన్‌తో ఎంత పెరిగాయంటే..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 30: అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా డిసెంబర్ 5న రిలీజ్ కాబోతుంది. 4వ తారిఖు అర్ధరాత్రి నుంచే బెనిఫిట్ షోలు కూడా పడనున్నాయి. ఈ సినిమాకి టికెట్ రేట్లు భారీగా పెరుగుతాయని ముందు నుంచే ఊహించారు. మూవీ టీమ్ టికెట్ రేట్ల పెంపు, అదనపు షోల కోసం ప్రభుత్వాన్ని సంప్రదించగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అనుమతులు ఇస్తూ జీవో విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల ప్రకారం..చడిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల నుంచి బెనిఫిట్ షోలతో పాటు అర్ధరాత్రి 1 గంట నుంచి తెల్లవారు ఝామున 4 గంటల వరకు అదనపు షోలకు అనుమతి ఇచ్చారు.చపుష్ప2 రాష్ట్రవ్యాప్తంగా రాత్రి 9.30 గంటలకు వేసే బెనిఫిట్ షోలకు మాత్రం సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్ లో బెనిఫిట్ షోలకు 800 రూపాయలు టికెట్ ధర పెంచుకునేలా పర్మిషన్ ఇచ్చారు.చ అర్ధరాత్రి 1 గంటకు, తెల్లవారు ఝామున 4 గంటలకు వేసిన షోలకు సింగిల్ స్క్రీన్ లో రూ.150, మల్టీప్లెక్స్ లో రూ.200 పెంపునకు అనుమతి ఇచ్చారు.చడిసెంబర్ 5 నుంచి 8 వరకు సింగిల్ స్క్రీన్ లో రూ.150, మల్టీప్లెక్స్ లో రూ.200 పెంపునకు అనుమతి ఇచ్చారు.

చడిసెంబర్ 9 నుంచి 16 వరకు సింగిల్ స్క్రీన్ లో రూ.105, మల్టీప్లెక్స్ లో రూ.150 పెంపునకు అనుమతి ఇచ్చారు.చడిసెంబర్ 17 నుంచి 23 వరకు సింగిల్ స్క్రీన్ లో రూ.20, మల్టీప్లెక్స్ లో రూ.50 పెంపునకు అనుమతి ఇచ్చారు .మొదటి నాలుగు రోజులు సింగిల్ స్క్రీన్స్ లో గరిష్టంగా 300 వరకు, మల్టీప్లెక్స్ లో గరిష్టంగా 500 పైనే టికెట్ రేట్ ఉండనుంది. ఆ తర్వాత వారం రోజులు సింగిల్ స్క్రీన్స్ లో గరిష్టంగా 255 వరకు, మల్టిప్లెక్స్ లో గరిష్టంగా 450 పైనే టికెట్ రేట్ ఉండనుంది. ఆ తర్వాత వారం రోజులు సింగల్ స్కరీన్స్ లో గరిష్టంగా 170 వరకు, మల్టీప్లెక్స్ లలో గరిష్టంగా 345 వరకు టికెట్ రేట్ ఉండనుంది. వీటికి తోడు ఆన్లైన్ బుకింగ్ చేసుకుంటే ఎక్స్ట్రా చార్జీలు అదనం. ఇక బెనిఫిట్ షో ఎక్కడ చూసినా 1100 నుంచి 1200 వరకు రేటు ఉండటంతో మరీ ఇంతనా అని నిరాశ వ్యక్తం చేస్తున్నారు ఫ్యాన్స్, ప్రేక్షకులు. మరి ఈ అధిక రేట్లు పుష్ప 2 కి ప్లస్ అవుతాయా చూడాలి.

'హరిహర వీరమల్లు' షూటింగ్.. జాయిన్ అయిన పవన్..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 30:ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసింది. కొంతకాలం సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చాడు పవన్. రాజకీయాల కోసం సినిమాలను పూర్తిగా మానేయకుండా తను కమిట్ అయిన సినిమాలను పూర్తి చెయ్యాలనుకున్నాడు. అలా ఆయన ఒప్పుకున్న సినిమాల్లో హరిహర వీరమల్లు సినిమా కూడా ఒకటి.అయితే ఇప్పటివరకు ఆయన ఈ సినిమా ఎప్పుడు స్టార్ట్ చేస్తారన్న డౌట్ అందరిలో నెలకొంది. ఈ నేపథ్యంలో హరిహర వీరమల్లు నుండి అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నప్పటికీ ఇటీవల దీని షూటింగ్ చివరి షెడ్యూల్ కి చేరిందని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. అలాగే చివరి షెడ్యూల్ లో పవన్ సైతం జాయిన్ కానున్నారని తెలిపారు. తాజాగా పవన్ హరిహర వీరమల్లు సినిమా చివరి షెడ్యూల్ లో జాయిన్ అయినట్టు తనకి సంబందించిన ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. 'ధర్మం కోసం పోరాటంలో ఆఖరి అధ్యాయం మొదలు'.. అని ఆ పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ సినిమా స్టార్ట్ చేసి దాదాపుగా మూడు ఏళ్లు అవుతుంది. ఇప్పటికి పూర్తికావస్తోంది.మార్చి 28, 2025 లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తామని ప్రకటించారు మేకర్స్. దర్శకుడు జ్యోతికృష్ణ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను మేఘా సూర్య ప్రొడక్షన్‌పై ఏఎంరత్నం, ఏ దయాకర్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సంబందించిన మరిన్ని అప్డేట్స్ రావాల్సి ఉన్నాయి.

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 30: సినీనటి స్రవంతి చొక్కారపు లేటెస్ట్ ఫోటోలతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటారు. తాజాగా స్టైలీష్ లుక్‌లో ఆమె జరిపిన ఫోటోషూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి

ఆ పార్ట్‌ని గులాబీ రంగుతో హైలైట్ చేస్తూ .. స్లీవ్ లెస్ బ్లౌజ్‌లో గ్లామర్ ట్రీట్

మత్తెక్కిస్తున్న సిమ్రాన్ చౌదరి

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 30: చాలా మంది హీరోయిన్స్ ఒకే ఒక్క సినిమాతో క్రేజ్ తెచ్చుకుంటారు అలాంటి వారిలో సిమ్రాన్ చౌదరి ఒకరు. 'ఈ నగరానికి ఏమైంది?' సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది సిమ్రాన్ చౌదరి. తొలి సినిమాతోనే తన అందం అభినయంతో ఆకట్టుకుంది ఈ భామ. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ భామ రెగ్యులర్ గా తన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా బాల్కనీలో నిలుచోని నడుము అందాలతో బ్లాక్ అండ్ వైట్ ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫోటోలు ఇప్పుడు నెట్టింట సెగలు రేపుతున్నాయి.

హాట్ అండ్ సెక్సీగా... అమైరా దస్తూర్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 30: అమైరా దస్తూర్ తరచుగా తన వార్డ్‌రోబ్ ఎంపికలతో అందరినీ అసూయపడేలా చేస్తుంది. కాగా.. తాజాగా ఆమె అందాలు స్పష్టంగా కనిపించేలా ఫోటోస్ షేర్ చేసింది. అవి చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు.

వెకేషన్‌లో ఐషా శర్మ.. సెక్సీగా ఫోటో షూట్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 30: ఫారిన్ ట్రిప్ వేకేషన్ లో ఉన్న నేహా శర్మ సోదరి ఐషా శర్మ తాజాగా హాట్ హాట్ గా ఫోటో షూట్ చేసి తన అభిమానులతో పంచుకుంది..దీంతో ఇంటర్నెట్‌లో తుఫాను వచ్చింది. ఆమె ఫోటోలలో క్లీవేజ్‌ను చూపించడంతో అభిమానులు వావ్ అంటున్నారు.

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.
RNI NO. T/TG/2024/1093.. Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com